క్లుప్తంగా

వినాయక లడ్డూ రూ.1,51,116



చిల్పూరు: మండలంలోని మల్కాపూర్‌లో శుక్ర వారం ఆర్‌జీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద లడ్డూ వేలం నిర్వహించారు. గ్రామానికి చెందిన మాదిరెడ్డి యశ్వంత్‌రెడ్డి- ప్రవళిక దంపతులు రూ. 1,51,116లకు వేలంలో లడ్డూను దక్కించుకు న్నారు. అర్చకులు చొల్లేటి రాజేశ్వరశర్మ వేద మంత్రాల నడుమ ప్రత్యేక పూజలు చేయిం చారు. పోలేపల్లి రంజిత్‌రెడ్డి-మాధవి, రాంరెడ్డి -సంధ్య, వరప్రసాద్, ప్రేమలత, రజిత,వె న్నం రవీందర్‌రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

చిన్నారుల నృత్య ప్రదర్శన



జనగామ: పట్టణం జ్యోతినగర్ కాలనీ గణేశ్ మండపం వద్ద శుక్రవారం చిన్నారుల కూ చిపూడి నృత్యం అలరించింది. ఉత్సవ కమిటీ నిర్వాహకులు శశికుమార్, మధు, కర్రె రాము లు, రాజు, శివ, మని, అభి, సుమన్ ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున వేడుకలను నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామికి పూజలు చేశారు.

ఘనంగా నిమజ్జనం



బచ్చన్నపేట: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం వినాయకులను ఘనం గా నిమజ్జనం చేశారు. అన్నదానాలను నిర్వ హించి, మండపం ముందు ఉట్లను కొట్టారు. గణపతిని ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువుల్లో నిమజ్జనం చేశారు.

రుణమాఫీ కాలేదని ధర్నా

జఫర్‌గఢ్: ప్రభుత్వం ప్రకటించినా ఇప్పటి వరకు తమకు రుణమాఫీ కావడం లేదని రఘు నాథ్‌పల్లి గ్రామానికి చెందిన రైతులు శుక్ర వారం స్థానిక వ్యవసాయ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రా న్ని మండల వ్యవసాయ అధికారి దీప్తికి అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం 2018 సంవ త్సరానికి చెందిన రైతులకు రూ.లక్ష వరకు రుణమాఫీ చేస్తారని చెప్పినప్పటికీ కొంత మం దికే అమలైందని అన్నారు. ఈ విషయంపై బ్యాంక్ ఆఫ్ బరోడా కడిపికొండ బ్రాంచ్ అధికారులను సంప్రదించిన వారు సమధానం చెప్పడం లేదని, ఉన్నతాధికారులు స్పందించి అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బొమ్మినేని రాజిరెడ్డి, చల్లా సమ్మయ్య, బొమ్మి నేని జనార్దన్‌రెడ్డి, నిర్మల పాల్గొన్నారు.

‘ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కడం సరికాదు’

పాలకుర్తి టౌన్: పాలకుర్తి నియోజవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతుకులను నొక్కడం సరికాదని కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ నాయకు లు ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. శుక్ర వారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి దయాకర్‌రావు ప్రతిపక్షాల గొంతుకులను నొక్కాలని చూస్తే వీరనారి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, ఎర్రం రెడ్డి సంతోష్‌రెడ్డి లాంటి వీరయోధులు మళ్లీ పుట్టుకొస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కోడం శ్రీనివాస్, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్‌రాజా వాట్సాప్ ద్వారా నియోజవర్గ అభివృద్ధిపై మంత్రి దయాకర్ రావును ప్రశ్నించినందుకు పోలీసులు అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండించారు. వీరారెడ్డి దామోదర్‌రెడ్డి, అల్లం ప్రదీప్‌రెడ్డి, మాజీ ఎం పీపీ గడ్డం యాకసోమయ్య పాల్గొన్నారు.

గౌడ సంఘం కమిటీ ఎన్నిక



చిల్పూరు: గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చిల్పూరు గౌడ సంఘం నూతన అధ్యక్షుడు మాచర్ల శ్రీనివాస్‌గౌడ అన్నారు. మండల కేం ద్రంలో శుక్రవారం ఆ సంఘం నూతన కమిటీ ఎన్నిక మాచర్ల ప్రవీణ్, నారగోని రాములు, వెంకన్న, గణగోని రమేష్, నారగోని రాజు, పంతం రాజు, మాచర్ల స్వామిల ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా గణగోని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా సట్ల లింగయ్య, కోశాధికారిగా పంతం రాజు, సభ్యులుగా మాచర్ల రాజు, నం గునూరి రాజు, నారగోని రాజయ్య, రంజిత్, శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా మోడెం విజయభాస్కర్, మాచర్ల స్వామి, సట్ల సురేష్, కిషన్, పరమేష్, కనుకయ్య ఎన్నికయ్యారు.

క్రీడాకారులు ప్రతిభ చాటాలి



చిల్పూరు: క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేస్తున్న కృష్ణారెడ్డి

చిల్పూరు: క్రీడాకారులు ప్రతిభ చాటి జిల్లా స్థాయికి ఎంపిక కావాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన మల్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పీడీ సమ్మక్క నేతృత్వంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. హెచ్ఎం కర్ణాకర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణారెడ్డి మాట్లా డుతూ.. 14 నుంచి 17 ఏళ్ల మండల స్థాయి క్రీడా కారులకు రెండు రోజుల పాటు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు ఉంటాయని.. అందరూ ఉత్సా హంగా పాల్గొనాలని అన్నారు. అంతకు ముందు అనారోగ్యంతో బాధపడుతున్న క్రీడల ప్రోత్సాహ కుడు కొత్తగట్టు అంబదాసు కోరిక మేరకు యువ జన నాయకుడు కేశిరెడ్డి రాకేష్‌రెడ్డి క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసి భోజన సదుపాయం కల్పిం చారు. ఉప సర్పంచ్ వంశీ, ఎంపీటీసీ సుధాకర్, పం చాయతీ కార్యదర్శి మధుసూదన్, రంజిత్‌రెడ్డి, అశోక్, మాధవరెడ్డి, రవీందర్‌రెడ్డి, యశ్వంతరెడ్డి, కింగర్ల మల్లేషం,కట్టరాజు, పీఈటీలు వంచ చంద్రశే ఖర్‌రెడ్డి, చందర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

జఫర్‌గఢ్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎంపీపీ రడపాక సుదర్శన్ అన్నారు. మండల స్థాయి 67వ స్కూల్ గేమ్స్ బాలబాలికల ఎంపిక పోటీలను కూనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో ఆయన ప్రారంభించారు. ఈ ఎంపికలో వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడారు. దేశంలో క్రీడాకారులకు మంచి గుర్తిం పు ఉందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై మహేందర్, హెచ్ఎం ఎండి ఫర్వేజ్, ఎంపీటీసీ సభ్యురాలు శిరబోయిన సంధ్య శ్రీనివాస్, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ ఎల్లాచారి, దాతలు జయపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, అశోక్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి: విద్యార్థులు మండలస్థాయి పోటీల్లో ప్రతిభ చాటి జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఎంపీపీ మేకల వరలక్ష్మి అన్నారు. మండ లంలోని వెల్ది మోడల్ స్కూల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించే గ్రామీణ మండలస్థాయి క్రీడా ఎంపిక పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. జెడ్పీటీసీ బొల్లం మణికంఠ, ఎంపీ డీఓ హసీం, సర్పంచ్ మల్లేష్, నోడల్ అధికారి రఘు నందన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటేష్ పాల్గొన్నారు.

లింగాలఘణపురం: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పలు పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థుల్లో జిల్లా స్థాయికి క్రీడాకారులను ఎంపిక చేసినట్లు నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి తెలిపారు. కబడ్డీ, ఖో ఖో, వాలీవాల్ క్రీడల్లో అండర్-14, 17 బాలబాలికల నుంచి వేర్వేరుగా ఒక్కో ఆటకు ముగ్గురు చొప్పున ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. క్రీడా కారుల ఎంపికలో హెచ్ఎం మల్లికార్జున్, మండల క్రీడా కార్యదర్శి కిష్టయ్య, పీఈటీలు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

స్టేషన్‌ఘన్‌పూర్: క్రీడలతో దేహదారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ అన్నారు. డివిజన్ కేం ద్రంలో జెడ్పీఎస్ఎస్‌లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ఐ మండల స్థాయి అండర్-14, అండర్-17 బాలుర, బాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఎంపిక పోటీ లను సర్పంచ్ ప్రారంభించారు. ఎంపీటీసీ గన్ను నర్సింహులు, హెచ్ఎం షారోన్, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి



రఘునాథపల్లి: మాట్లాడుతున్న అరుణజ్యోతి

బచ్చన్నపేట/నర్మెట/రఘునాథపల్లి/చిల్పూరు/ స్టేషన్‌ఘన్‌పూర్: చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో మహిళలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అను సరిస్తున్న ప్రజా విధానాలను ఎండగట్టాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి, ఉపాధ్యక్షురాలు బత్తుల హైమావతి పిలుపునిచ్చారు. అక్టోబర్ 5న ఢిల్లీలో నిర్వహించే ఐద్వా ర్యాలీని జయప్రదం చేయాలని చేపట్టిన జీపు జాతా శుక్రవారం బచ్చన్న పేట, నర్మెట, రఘునాథపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు మండలాల్లో కొనసాగింది. ఈ సందర్భం గా వారు మాట్లాడారు. మహిళల హక్కులను హరి స్తున్న ప్రభుత్వాలను గద్దె దించేందుకు నడుం బిగిం చాలని అన్నారు. మహిళల హక్కుల విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నాయన్నారు. మహిళల హక్కుల రక్షణకు భద్రత, భరోసా కల్పించాలని, నిత్యావసర వస్తు వుల ధరల పెరుగుదలను నియంత్రించాలని, కేరళ, తమిళనాడు తరహాలో 14 రకాల సరుకులను రేషన్ షాపుల ద్వారా అందించాలని, ఉపాధి హామీ పను లను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. జీపుజాతాలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి ఆహ ల్య, కార్యదర్శి ఎండి షబానా, రాములమ్మ, చీర రజిత, మోకు భవాని, అంజమ్మ, కల్యాణి, రాము లమ్మ, జయ, స్వరూప, రాజమ్మ, ప్రజా సంఘాల నాయకులు పొదల నాగరాజు, గంగాపురం మహేం దర్, శాగ సొంబరాజు, సీపీఎం నాయకులు సాదం రమేష్, శ్రీనివాస్, సంపత్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

పల్లెలను శుభ్రంగా ఉంచుకోవాలి

బచ్చన్నపేట: గ్రామాలను శుభ్రంగా ఉంచు కోవాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. శుక్ర వారం స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పర్యటించి ర్యాలీలు తీసి శ్రమదానం చేప ట్టారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి తోడ్పడాలి

నర్మెట: గ్రామాభివృద్ధిలో ప్రతీ ఒక్కరు భాగస్వామి కావాలని పంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్రీధర్, సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛ తా హీ సేవా ముగింపు కార్యక్రమంలో భాగంగా జీపీ సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటుచే సిన పాలకవర్గ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడారు. ఉపసర్పంచ్ శ్రీనివాస్, బిల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి, వార్డు సభ్యులు బాలకృష్ణ, మహేందర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



జనగామ: పల్లాతో కార్మికులు

జనగామ: మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జనగామ మున్సిపల్ శానిటేషన్ ఔట్ సోర్సింగ్, డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లాకు వచ్చిన ఆయనను కలిసి వినతిపత్రం అంద జేశారు. సిబ్బందిని రెగ్యులర్ చేయడంతో పాటు ఐఆర్ ఇప్పించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయించి న్ని రకాల కార్మిక చట్టాలను అమలు చేసేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో సంఘం గౌర అధ్యక్షుడు పానుగంటి ప్రవీణ్‌కుమార్, అధ్యక్షుడు ముగె రవి, ప్రధాన కార్యదర్శి మసిరాజు, నాగరాజు, రమేష్, రవి, మహేందర్, సుధాకర్, చిన్నయ్య, ప్రభాకర్, శ్రీనివాస్, పరుశరాములు, భాస్కర్, నాగరాజు, రాజేంద్రప్రసాద్, నరేష్ తదితరులు ఉన్నారు.

పల్లాను కలసిన నాయకులు

తరిగొప్పుల: ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆయన స్వగ్రామం షోడాషపల్లిలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి, కోఆర్డినేటర్ జొన్నగోని కిష్టయ్య సారథ్యంలో పలువురు మండల నాయకులు, కార్యకర్తలు పల్లాను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ముద్ద సాని వెంకట్‌రెడ్డి, అర్జుల మధుసూదన్‌రెడ్డి, మల్యాల సుధీర్, రాజారాం, రామరాజు, భూక్య జుంలాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ పూజ

దేవరుప్పుల: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని మండల వైద్యాకారిణి పూజ సూచించారు. శుక్రవారం మండలంలోని సింగ రాజుపల్లి ఆరోగ్య ఉపేకంద్రంలో వైద్యశిబిరం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణ మార్పులతో గొంతు నొప్పితో వచ్చే జ్వరాలను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యక్తిగత, పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమల నివార ణకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ప్రతి మంగ ళవారం మండల ఆరోగ్య కేంద్రంలో మహిళ ప్రత్యేక శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లేష్ ,వైద్య సిబ్బంది బి జెస్సికా,టి దేవేంద్ర, ఆశవర్కర్లు మాధవి, శారద, యాదలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పశుసంపదను పరిరక్షించుకోవాలి

దేవరుప్పుల: వ్యవసాయ రైతులు పంటల సాగు తోపాటు ప్రత్యామ్నాయ ఆదాయం పొందేందుకు పశుసంపదను పరిరక్షించుకోవాలని తెలంగాణ గోశాల రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. శుక్రవారం చిప్పరాళ్లబండ తండాలో పర మేశ్వర గోశాల ఆధ్వర్యాన 10 మంది రైతులకు లేగ దూడలు పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. రైతులు గోవులను పోషించుకుంటే కుటుంబానికి పా లు, పెరుగు వంటి పౌష్టిక పదార్థాలు లభిస్తా యని, అలాగే గోవుల పేడ, మూత్రం పంటలకు సేంద్రియ ఎరువుగా ఉపయోగపడుతుందని చెప్పారు. గోశాల సూపరింటెండెంట్ దుర్గం రోజా, సర్పంచ్ శ్రీను, అశోక్, భూక్యా లక్కు పాల్గొన్నారు.

రుణమాఫీ ఎంతమంది రైతులకో ప్రకటించాలి

చిల్పూరు: రుణమాఫీ ఎంత మంది రైతులకు వర్తిస్తుందో బీజేపీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ పెరు మాండ్ల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం పార్టీ మం డల అధ్యక్షుడు పెండ్యాల దిలీప్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రైతే రాజు అని గొప్ప లు చెబుతున్న బీఆర్ఎస్ నాయకులు బ్యాంకుల వద్ద రుణమాఫీ కోసం రైతులు పడుతున్న గోస చూసి మాట్లాడాలని అన్నారు. తోట శ్రీనివాస్, గాలి రాజు, బాణాల శ్రీనివాస్, మధు ఉన్నారు.

ఘన్‌పూర్‌కు చేరిన బతుకమ్మ చీరలు

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్ర ప్రభుత్వం ఏటా బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడ బిడ్డలకు అందించే బతు కమ్మ చీరల పంపిణీలో భాగంగా మండలానికి శుక్ర వారం బతుకమ్మ చీరెలు చేరాయి. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి మాట్లాడుతూ ప్రస్తుతం మండలానికి 16,680 చీరలు వచ్చాయని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రేషన్‌డీలర్ల ద్వారా వాటిని పంపిణీ చేస్తామన్నారు.

కులమతాలకతీతంగా సంక్షేమ పథకాలు



ఫంక్షన్‌హాల్ పనులు ప్రారంభిస్తున్న రమాదేవి

దేవరుప్పుల: కులమతాలకతీతంగా బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తుందని సర్పంచ్ ఈదునూరి రమాదేవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కొత్తవాడలో మం త్రి దయాకర్‌రావు మంజూరు చేసిన రూ.40 లక్షల తో గౌడ సామాజిక వర్గ సామూహిక మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. రైతు బంధు మండల కోఆర్డినేటర్ ఈదునూరి నర సింహారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు పల్ల సుందర్ రామ్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయా కర్, జిల్లా గ్రంథాల సంస్థ డైరెక్టర్ భిక్షపతి, తీగల సత్తయ్య, బబ్బూరి యాదగిరి పాల్గొన్నారు.

పక్కాగా ‘గ్యారంటీ స్కీం’ల అమలు



మాట్లాడుతున్న సింగపురం ఇందిర

లింగాలఘణపురం: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలు పక్కాగా అమలు చేస్తామని టీపీ సీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్‌ఘన్‌పూర్ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర అన్నారు. గడప గడపకు కాంగ్రె స్ అనే నినాదంలో శుక్రవారం మండలంలోని పటే ల్‌గూడెంలో ఆ పార్టీ నేతలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహాలక్ష్మి పేరుతో ప్రతి మహి ళకు నెలకు రూ.2500, రూ.500 గ్యాస్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసాలో ప్రతి రైతుకు ఏడాదికి రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, ధాన్యానికి క్వింటాళ్లకు రూ.500 బోనస్, 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు, యువతకు యువ వికాసం, రూ.4వేల చేయూత పెన్షన్ అమలు చేస్తా మని అన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శివకు మార్, జిల్లా ఉపాధ్యక్షుడు జగదీశ్‌చందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిలీప్‌రెడ్డి, జిల్లా నాయకుడు విజయ్‌మనోహర్, అనిల్, రాజు, సంపత్, మహిళ అధ్యక్షురాలు శ్రీలతారెడ్డి, బుచ్చిరెడ్డి, రాజిరెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలి



మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

నర్మెట: స్వాతంత్ర్య యోధులను స్ఫూర్తిగా తీసు కుని దేశ సమగ్ర అభివృద్ధిలో ప్రతీ పౌరుడు భాగ స్వామి కావాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ టి.శ రత్ కుమార్ పిలుపునిచ్చారు. మేరిమిట్టి-మేరీదేశ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాఠశాలలో పలుకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు త్రివర్ణ పతాకాన్ని చేతబూని జైజవాన్ జైకిసాన్, మేరిమిట్టి మేరిదేశ్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీగా మండలకేంద్ర చౌరస్తాకు చేరుకుని పంచప్రాణ ప్రతిజ్ఞ చేసి మానవహారం నిర్వహిం చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎండి. ఖాజామొ హిఉద్దీన్, ఎంపీఓ అరవింద్ చౌదరి, హెచ్ఎం శామ్యూల్ ఆనంద్, కార్యదర్శి కందకట్ల శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గౌడ గర్జన సభను జయప్రదం చేయండి

స్టేషన్‌ఘన్‌పూర్: అక్టోబర్ 1న హనుమకొండలో నిర్వహించనున్న గౌడ గర్జన సభకు గౌడ కులస్తులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ జేఏసీ కోకన్వీనర్ గడ్డం రాజు అన్నారు. జనాభా ప్రాతిపదికన అన్ని రాజకీయ పార్టీలు గౌడ కులస్తులకు సముచిత న్యాయం కల్పించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించ నున్న గౌడ గర్జన సభకు సంబంధించి పోస్టర్లను డివిజన్ కేంద్రంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం నాయకులు గట్టు ఉప్పలయ్య, వంగ శ్రీనివాస్, పులి శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్, బంగ్లా రమేష్, ఇల్లందుల రమేష్, గట్టు మనోహర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కొన్నెను జనగామ డివిజన్‌లోనే ఉంచాలి

బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామాన్ని, చుట్టు పక్కల గ్రామాలను కలుపుతూ నూతన మం డలంగా ప్రకటించే అవకాశం ఉందని, నూతన మం డలాన్ని జనగామ డివిజన్‌లోనే ఉంచాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, ఉప సర్పంచ్ వంచ వెం కట్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కొన్నె మండలాన్ని చేర్యాల డివిజన్‌లో కలిపే ప్రయ త్నాలు పలువురు నాయకులు చేస్తున్నట్లు సమా చారం ఉందని తెలిపారు. మద్దూరు, చేర్యాల మం డలాలను సిద్దిపేట జిల్లాలో కలిపి ఆర్డీఓ కార్యాల యాన్ని హుస్నాబాద్‌లో పెట్టడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంబంధిత నాయకులు ఆయా గ్రామాల ప్రజల మనోభీష్టం మేరకే పని చేయాలని, బలవంతంగా వేరే డివిజన్ లో కలపాలని చూస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్య క్రమాలను చేపడతామని హెచ్చరించారు.

పాఠశాలకు టీవీ బహూకరణ



టీవీని ప్రారంభిస్తున్న డీఈ చంద్రశేఖర్

రఘునాథపల్లి: మండలంలోని ఎల్లారెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలకు వీటెక్ సిస్టమ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్మార్ట్ టీవీ బహూక రించారు. ఈ సందర్భంగా టీవీ ప్రారంభించాక సం స్థ ప్రతినిధి, పల్లెప్రగతి ఇన్‌చార్జ్, పీఆర్ డీఈ చంద్ర శేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో డిజిటల్ బోధనకు అనుగుణంగా స్మార్ట్ టీవీలు, కం ప్యూటర్, ల్యాబ్‌లు, క్రీడా సామగ్రిని అందజేస్తున్నా మన్నారు. పాఠశాలకు స్మార్ట్ టీవీ అందజేసిన డీఈని సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు అభినందిం చారు. సర్పంచ్ మడికంటి మాధవిమధు, మండల నోడల్ అధికారి రఘునందన్‌రెడ్డి, కాంప్లెక్స్ హెచ్ ఎం ఉపేందర్, పాఠశాల హెచ్ఎం సుధాకర్, పం చాయతీ కార్యదర్శి సందీప్, ఉప సర్పంచ్ కుమార్, ఎస్ఎంసీ చైర్మన్ రోజా తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



స్టేషన్‌ఘన్‌పూర్: క్రీడాకారులతో ప్రిన్సిపాల్, పీడీ

స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కాళహస్తి తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన జనగామలో నిర్వహిం చిన అథ్లెటిక్స్ పోటీల్లో శ్రీకాంత్(పదో తరగతి) 300 మీటర్ల పరుగు, సీహెచ్.పవన్(టెన్త్) 100 మీటర్ల హార్డిల్స్, ఎ.శేఖర్(ఇంటర్ ఫస్టియర్) డిస్కస్‌త్రో, విఘ్నేష్(ఏడో తరగతి) 600 మీటర్ల పరుగు పందెం లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అలాగే ఈనెల 28న వరం గల్ ఎల్‌బీ కళాశాలలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్ -19 విభాగం జిల్లాస్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్స్ లో ఎంపీసీ ఫస్టియర్ విద్యార్థులు కిరణ్, చరణ్, సాయికృష్ణ, బీపీసీ ఫస్టియర్‌కు చెందిన బన్నీ ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్, పీడీ శ్రీనివాస్, పీఈటీ రాణాప్రతాప్, కోచ్ ప్రవీన్, వైస్ ప్రిన్సిపాళ్లు అభినందించారు.

నవాబుపేట హైస్కూల్ నుంచి..

లింగాలఘణపురం: నవాబుపేట ఉన్నత పాఠశా లకు చెందిన విద్యార్థులు జనగామ శరణ్య, గోగిఖర్ చందు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికై నట్లు హెచ్ఎం సత్యనారాయణ తెలిపారు. ఈనెల 16న జనగామలో జరిగిన అండర్-14 విభాగం జిల్లా స్థాయి జావెలిన్‌త్రో పోటీలో శరణ్య, అండర్-16లో షాట్‌పుట్‌లో చందు ప్రతిభకనబరిచారు. వీరు ఈనెల 30, అక్టోబర్ 1న కరీంనగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. అలాగే ఖేలో ఇం డియా రాష్ట్రస్థాయి పోటీల్లో కీర్తన పాల్గొన్నట్లు హెచ్ ఎం వివరించారు.

ఏబీవీ డిగ్రీ కళాశాల నుంచి..

జనగామ రూరల్: ఈనెల 30న జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జనగామలోని ఏబీవీ డిగ్రీ కళాశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు. బి.ఉదయ్ 1500 మీటర్ల పరుగు, జి.ప్రశాంత్ 800 మీటర్లు, ఇ.బన్ని 400 మీటర్లు, పవన్ 200 మీటర్లు పరుగు పందెంలో, జి.చరన్ లాంగ్ జంప్‌లో ఎంపికయ్యా రని పేర్కొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్య పరిరక్షణ

దేవరుప్పుల/స్టేషన్‌ఘన్‌పూర్: తమ పరిసరాల్లో లభించే పౌష్టికాహారంతో ఆరోగ్య పరిరక్షణ అని వార్యమని ప్రజాప్రతినిధులు సూచించారు. శుక్ర వారం పలు మండలాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సం దర్భంగా చిన్నారులకు అన్నప్రాసనం, అక్షరాభ్యాసం, గర్భిణులకు సామూహిక సీమంతాలు చేసి పౌష్టి కాహారంపై అవగాహన కల్పించారు. ఎంపీపీ బస్వ సావిత్రి, సర్పంచ్ సురేష్‌కుమార్, సీడీపీఓ ఫ్లోరెన్స్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

జనగామ రూరల్: నెలల తరబడి అప్పులు తెచ్చి వండిపెడుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల పెం డింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి సుంచు విజేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యా లయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల సమ్మె ప్రారంభించి మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

లింగాలఘణపురం: బండ్లగూడెం, లింగాలఘణపు రంల్లో శుక్రవారం ఓటు హక్కు వినియోగంలో ఈవీఎంలపై తహసీల్దార్ వినయలత ఓటర్లకు అవ గాహన కల్పించారు. ఈవీఎంలో ఏ విధంగా ఓటు వేయాలనే వేయాలనే విషయాన్ని ప్రజలకు వివ రిస్తూ వారితో ఓటు వేయించి చూపించారు.

పశువైద్య శిబిరం

జఫర్‌గఢ్: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండ లంలోని ఓబులాపూర్‌లో పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సం దర్భంగా 69 పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స నిర్వహించడంతో పాటు మందులు పంపిణీ చేశారు. అనంతరం పశువులకు నట్టల నివారణ మందులను వేశారు. మండల పశువైద్యాధికారి మౌనిక, శ్రీనాథ్, రాజేశ్వర్‌రావు, నాగేష్ ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ నూతన సీఐగా సట్ల రాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఘన్‌పూర్ సీఐగా పనిచేస్తున్న రాఘవేం దర్ ఎస్‌బీ వరంగల్‌కు బదిలీపై వెళ్లగా, వీఆర్ వరం గల్‌గా పనిచేస్తున్న సట్ల రాజు ఘన్‌పూర్‌కు నూతన సీఐగా వచ్చారు.

నేడు రక్తదాన శిబిరం

పాలకుర్తి టౌన్: షాహీద్ భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకుని శనివారం మహాత్మా హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బషారత్ గార్డెన్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు శుక్ర వారం వ్యవస్థాపకుడు గంట రవీందర్ ఒక ప్రకటన లో తెలిపారు.

టిఫిన్ బాక్స్‌ల పంపిణీ

చిల్పూరు: మారపాక రాజమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు ఫతేపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠ శాలలో శుక్రవారం విద్యార్థులకు టిఫిన్ బాక్సులు, పండ్లు శుక్రవారం అందజేశారు. సర్పంచ్ రూప్లా నాయక్, కుటుంబ సభ్యులు మారపాక బాబు, అశోక్, సుధీర్, సురేష్, హెచ్ఎం పాల్గొన్నారు.

సమ్మె నోటీస్ అందజేత

పాలకురి టౌన్: ఈ-పంచాయతీ ఆపరేటర్ల సమస్య లను పరిష్కరించాలని శుక్రవారం మండల కేంద్రం లోని ఎంపీడీఓ అశోక్‌కుమార్‌కు సమ్మె నోటీస్ అం దజేశారు. ఈసందర్భంగా ఈ-పంచాయతీ ఆపరే టర్స్ సంఘం నాయకులు కమ్మగాని మహేష్ మాట్లాడారు.

ఆర్థికసాయం

బచ్చన్నపేట: కేసిరెడ్డిపల్లికి చెందిన మేడోజు సిద్దిరాములు మృతి చెందాడు. కాగా, శుక్రవారం సర్పంచ్ మల్లవరం దివ్య, జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మల్లవరం అరవింద్‌రెడ్డి బాధిత కుటుం బ సభ్యులను పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు.

గాయపడ్డ వ్యక్తికి..

చిల్పూరు: రాజవరంలో గురువారం వినాయక నిమ జ్జనం సందర్భంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సామల రవీందర్‌కు ఎంపీటీసీ మారే పల్లి లలితాదేవి, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మారే పల్లి శ్యాంకుమార్‌రెడ్డి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.

పరామర్శ

చిల్పూరు: లింగంపల్లికి చెందిన కోలాట కళాకారు రాలు గుంటిపల్లి నర్సమ్మ అనారోగ్యంతో శుక్ర వారం మృతి చెందింది. కాగా, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. అలాగే సర్పంచ్ రవీం దర్ రూ. 2వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు.